విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల గురువారం 12 డిసెంబర్ 2024 పేజీలు : 6 వేల : 5.00


## వచ్చే 5 ఏళ్లలో 50 కొత్త విమానాశ్రయాలు

## : కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు




**మన వార్త** హవాయి చెప్పల్ సే హవాయి సఫర్ అనే నినాదంతో భారత విమానయాన మంత్రిత్వ శాఖ పనిచేస్తుందని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు.వచ్చే 5 ఏళ్లలో దేశవ్యాప్తంగా 50 కొత్త విమానాశ్రయాలు నిర్మించడమే మా లక్ష్యమని స్పష్టం చేశారు. బుధవారం (డిసెంబర్ 11) శంషాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. – ఎయిర్ పోర్ట్ ప్రిడిక్టివ్ ఆపరేషన్ సెంటర్ ప్రారంభించడం భవిష్యత్తుకు ఒక మైలు రాయి అని అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో విమానయాన మంత్రిత్వ శాఖ వేగంగా పురోగతి, అభివృద్ధి చెందుతోందని.. దేశంలోని ప్రతీ ఎయిర్ పోర్ట్‌ని అధునాతనంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రపంచం మొత్తం ఇండియన్ ఎయిర్ పోర్ట్ వైపు చూసేలా చేస్తామని చెప్పారు. ఏటేటా విమానాల్లో ప్రయాణించే వాళ్ళు పెరుగుతూనే ఉన్నారన్నారు. ప్రయాణికులు మన దేవుళ్లని.. వాళ్ళ టైం వేస్ట్ చేయకూడదని ఎయిర్ పోర్టు సిబ్బందికి సూచించారు. చెక్ ఇన్, చెక్ అవుట్ వంటివి తక్కువటైంలోనే చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. వరంగల్, భోగపురం ఎయిర్ పోర్ట్?లను పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని భోగపురం విమానాశ్రయం 2026 జూన్ వరకు పూర్తి అవుతుందని వెల్లడించారు. ప్రతి ఒక్క భారతీయుడు సులభంగా ప్రయాణం చేయడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

## విద్యార్థులకువాంతులు, విరేచనాలు అస్వస్థతతో

## ప్రభుత్వ దవాఖానలో చికిత్స




**మన వార్త** వికారాబాద్ జిల్లా తాండూరులోని సాయిపూర్ ట్రైబల్ గర్ల్స్ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. 15 మంది విద్యార్థులు కడుపునొప్పితో బాధపడ్డారు. వాంతులు, విరేచనాలు చేసుకున్నారు. దీంతో వారిని సిబ్బంది వెంటనే తాండూరు కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించి, చికిత్స అందించారు.ఇందులో 14 మంది పరిస్థితి అదుపులోకి రావడంతో డిశ్చార్జి చేయగా, ఒక స్టూడెంట్?కు దవాఖానలోనే ట్రీట్‌మెంట్ కొనసాగుతున్నది.సాయిపూర్ట్రైబల్‌గర్ల్స్‌హాస్టల్‌లో 30 మంది గిరిజన విద్యార్థినులు ఉంటున్నారు. సోమవారం ఉదయం టిఫిన్‌లో భాగంగా కిచిడీ పెట్టగా ఇద్దరు విద్యార్థినులకు కడుపునొప్పి వచ్చింది. దీంతో వారికి ఏఎన్‌ఎం ట్యాబ్లెట్ఇవ్వడంతో తగ్గింది. మంగళవారం ఉదయం మళ్లీ కిచిడీ పెట్టారు. తిన్న వెంటనే 15 మంది విద్యార్థినులు వాంతులు, విరేచనాలు చేసుకున్నారు. దీంతో వారిని తాండూరు ప్రభుత్వ దవాఖానకు, మాతా శిశు హాస్పిటల్?కు తరలించారు.క్వాలిటీ లేని ఫుడ్ పెడ్తున్నరు: స్టూడెంట్స్?...తమకు రోజూ పురుగుల అన్నం, నీళ్ల చారు, క్వాలిటీ లేని భోజనం పెడుతున్నారని విద్యార్థినులు ఆరోపించారు. పురుగులు కనిపించకుండా అన్నం మెత్తగా వండుతున్నారని, నీళ్ల చారు అందిస్తున్నారని వాపోయారు. సోమవారం రాత్రి కూడా వండిన భోజనం తినలేకపోయామని చెప్పారు. కాగా, ఫుడ్ పాయిజన్ విషయం తెలుసుకున్న కలెక్టర్ప్రతీక్‌జైన్.. విచారణాధికారిగా వికారాబాద్ఆర్డీవో వాసుచంద్ర ను నియమించారు. దీంతో ఆయన హాస్టల్‌ను విజిట్‌చేశారు.ఏడుగురు మాత్రమే అస్వస్థతకు గురయ్యారని, ఆరుగురు డిశ్చార్జ్ అయ్యారని చెప్పారు. మంగళవారం రాత్రి అక్కడ ఉన్న విద్యార్థినులతో కలిసి భోజనం చేశానని తెలిపారు. భోజనం బాగానే ఉందని, ఆందోళన అవసరం లేదన్నారు. విషయం తెలిసి తల్లిదండ్రులు కొందరు హాస్టల్‌కు, మరికొందరు దవాఖానలకు వచ్చారు. తమ పిల్లలకు మంచి భోజనం పెట్టాలని కోరారు. కాగా, ఉదయం స్టూడెంట్‌కు ఫుడ్‌పాయిజన్ జరిగిన విషయం తెలిసిన వెంటనే తాండూర్ తహసీల్దార్‌తారా సింగ్ కూడా హాస్టల్‌ను విజిట్‌చేశారు.

## తెలంగాణలో ఫేషియల్ రికగ్నైజేషన్

## అటెండెన్స్ అమలు



**మన వార్త** తెలంగాణలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఫేషియల్ రికగ్నైజేషన్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సచివాలయంలో పని చేసే అన్ని శాఖల అధికారులు, సిబ్బందికి ఈ అటెండెన్స్ వర్తించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఔట్ సోర్సింగ్, సచివాలయం హెడ్ నుంచి వేతనాలు పొందే ప్రతి ఉద్యోగికి వర్తించనున్నట్లు పేర్కొన్నారు.

## బోరుబావిలో చిన్నారి: శ్రమిస్తున్న అధికారులు



**మన వార్త** పెద్దల నిర్లక్ష్యంతో పసి పిల్లల ప్రాణాలు గాలిలో కలసిపోతున్నాయి. నీటి కోసం పొలాల్లో బోరుబావులు గోతులు తీసి నీరు పడకపోతే మళ్లి వాటిని పూడ్చి వేయాలి అని కోర్టులు ఎన్నిసార్లు చీవాట్లు పెట్టిన అదే వరుస.తాజాగా రాజస్థాన్? దౌసాలోని బోరుబావిలో పడిన ఐదేళ్ల బాలుడిని కాపాడేందుకు రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. 42 గంటలకు పైగా బోరుబావిలో ఉన్న చిన్నారిని సజీవంగా బయటకు తీసుకొచ్చేందుకు అధికారులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం బోరుబావికి కొద్ది దూరంలో పైలింగ్ మిషన్‌తో 150 అడుగుల వరకు గొయ్యిను తవ్వుతున్నారు.జిల్లాలోని కలిఖడ్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఆర్యన్ తన తల్లితో ఆడుకుంటుండగా ఘటన జరిగింది. అనుకోకుండా ఇంటి పక్కనే ఉన్న 175 అడుగుల లోతున్న బోరుబావిలో ఆర్యన్ ఒక్కసారిగా పడిపోయాడు.వెంటనే గమనించిన కుటుంబసభ్యులు అధికారులకు సమచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్‌ను అధికారులు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ దేవేంద్ర యాదవ్ అక్కడికి చేరుకుని మొత్తం వ్యవహారాన్ని పర్యవేక్షిస్తున్నారు.తొలుత ఎన్ డి ఆర్ ఎఫ్ ,ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు అల్యూమినియంతో తయారు చేసిన హుక్ ద్వారా ఆర్యన్‌ను బయటకు తీయడానికి చాలాసార్లు ప్రయత్నించాయి. కానీ విజయం సాధించలేకపోయాయి.

## జగిత్యాల పోలీసులకు హ్యాట్సాఫ్

## 2 వేల మందికి ఉద్యోగాలు ఇప్పించారు..!




**మన వార్త** జగిత్యాల జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ విషయంలో జగిత్యాల జిల్లా పోలీసులకు హ్యాట్సాప్ చెప్పాల్సిందే. 2 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా మెగా జాబ్ మేళ నిర్వహించామన్నారు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్. ఈ మెగా జాబ్ మేళాలో ఐటీ,నాన్ ఐటీ , బ్యాంకింగ్, ఫార్మసీ వంటి రంగాలకు చెందిన 50 కంపెనీలు పాల్గొన్నాయని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతి, యువకులు పాల్గొనగా కంపెనీలు పలువురిని ఎంపిక చేసుకున్నాయి. ఎంతో మంది యువత ఉద్యోగాలు లేకా ఇబ్బంది పడుతున్నారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు. ఉద్యోగం ఎక్కడ వచ్చినా వెళ్లి జాయిన్ కావాలని తరువాత గ్రోత్ అదే వస్తుందని చూచించారు. జాబ్ మేళాకు ఐటీ, నాన్ ఐటీ, మార్కెటింగ్, సేల్స్ అండ్ సర్వీసెస్, బ్యాంకింగ్, ఫార్మసీ వంటి కంపెనీలు వచ్చాయని చెప్పారు ఎస్పీ.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## విద్యార్థులు జీవితంలో

## ఉన్నత శిఖరాలను అధిరోహించాలి




**మన వార్త** ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులు ప్రపంచ వేదికపై ప్రసంగించేలా తయారు కావాలని, ఆ దిశగా ప్రయత్నాలు కొనసాగించాలని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను టీఈడీ స్టూడెంట్స్ టాక్ కార్యక్రమానికి పంపేందుకుగానూ జిల్లా స్థాయి సెలక్షన్స్ మంగళవారం ఓ ప్రైవేట్ స్కూల్ లో నిర్వహించారు. జిల్లాలోని 176 ప్రభుత్వ స్కూళ్లకు చెందిన 345 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొనగా 40 మంది ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్నారు. వారి నుంచి ఇద్దరిని ఎంపిక చేసి ప్రపంచస్థాయి టెడ్ ఎడ్ ఉపన్యాసానికి పంపించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణ ప్రభుత్వ విద్యార్థులకు భవిష్యత్ లో మంచి మార్గం చూపుతుందన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, డీఈఓ జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## జాయినింగ్ లెటర్ అందుకున్న వేల్పుల నందిని భద్రాద్రి



**భద్రాద్రికొత్తగూడెం జిల్లా**
**డిసెంబర్ 11 (మనవార్త ప్రతినిధి)**

ఇటీవల సింగరేణి జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీ ఉద్యోగానికి ఎంపికైన సుజాతనగర్ మండలం అంబేద్కర్ నగర్ కు చెందిన ఆటో డ్రైవర్ కుమార్తె వేల్పుల నందిని మొన్న పెద్ద పల్లి లో జరిగిన యువ వికాసం సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాన్ని తీసుకుని ,బుధవారం నాడు సింగరేణి హెడ్ ఆఫీస్ నుండి భూపాలపల్లి పోస్టింగ్ లెటర్ అందుకున్నారు " కొత్తగూడెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లమా మైనింగ్ పూర్తిచేసే ఈ సంవత్సరం ఆగస్టు నెలలో రాసిన రాత పరీక్షలలో మెరుగైన ఉత్తీర్ణతో రిజర్వేషన్ లేకుండా ఓపెన్ కేటగిరిలో ఉద్యోగాన్ని నందిని పొందారు" పోస్టింగ్ లెటర్ అందుకున్న సందర్భంగా ఆమె ఆనందాన్ని వ్యక్తం చేస్తూ"మొదటి ప్రయత్నంలోనే ప్రభుత్వ ఉద్యోగాన్ని పొందటం ఆనందంగా ఉన్నదని" మైనింగ్ కోర్స్ ఎంచుకున్నప్పుడు ఆడపిల్లలు మైనింగ్ చేయడం ఏంటని చాలామంది ఎద్దేవా చేసేవారని" అలాంటివి ఏమి పట్టించుకోరాదని మా అమ్మ నాన్న సూచన స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగానని" దానికి మా అన్నయ్య తోడ్పాటు ఎంతో ఉన్నదని తెలిపింది " మమ్ములను ఉన్నత స్థితిలో చూడాలనుకుని మా నాన్న ఆటో నడుపుతూ మమ్ములను చదివించే తన కష్టాన్ని చూసి ఎలాగైనా ఉద్యోగం సంపాదించాలని నిర్ణయించుకున్నానని" ఆ నిర్ణయమే నా విజయానికి కారణమైందని అన్నారు "విద్య లేని దేశ మహిళలకు విద్యను అందించిన సావిత్రిబాయి పూలే జ్యోతిరావు పూలే దంపతులకు అలాగే నాకు విద్యను బోధించిన నా ఉపాధ్యాయులకు

## కుల గణన ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలి



**బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**
**హుజూర్ నగర్ డిసెంబరు11 మన వార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 6వ తేదీ నుంచి కులగణన చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఆ గణన ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు వ్యాఖ్యానించారు.బుధవారం నాడు ఆయన హుజూర్ నగర్ నియోజకవర్గకేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో 1931వ సంవత్సరంలో బ్రిటీష్ ప్రభుత్వం చేసిన కుల గణన చివరిదని, అప్పటినుంచి ఎన్నికైన అన్ని ప్రజా ప్రభుత్వాలు బీసీలను మోసం చేస్తూ కాలం వెళ్ళబుచ్చారని, దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక విధాలుగా ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడంతో పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు చేయడం ద్వారా ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వాలు ఇటీవల కాలంలో బీహార్లోనూ ఆంధ్రప్రదేశ్లోనూ బీసీ కుల గణన చేపట్టారని ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి కుల గణన చేయడం హర్షణీయం అని ఆయన అన్నారు . కేంద్ర ప్రభుత్వ%శీ% కూడాస్పందించి 2025 సంవత్సరంలో జరగనున్న జనగణలలో కుల గణన చేపట్టాలని, కులగణన తర్వాత ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులతో పాటు చట్టసభల్లో కూడా జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వాస్తవానికి భారతదేశంలో 2021 ప్రారంభంలోనే జనగణన చేపట్టాల్సి ఉండగా కోవిడ్ మహమ్మారి విజృంభించడం వల్ల జనగణన వాయిదా వేశారని 2011లో జనగణన చేశారని ఆ తర్వాత మళ్లి జనాభా గణన జరగలేదని వివిధ రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు నిరంతరం జనాభా గణ జరపాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అలాంటి చర్యలు చేపట్టక పోవడం విచారకర ఆయన అన్నారు ప్రభుత్వాలు ప్రకటించే నామినేటెడ్ పోస్టుల్లో కూడా బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని రకాల కాంట్రాక్టు లలో కూడా బీసీలకు 50% రిజర్వేషన్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు %వఅం

## సారంగాపూర్ కస్తూరిబా విద్యార్థులకు అస్వస్థత

**జగిత్యాల, డిసెంబర్ 11 (మన వార్త ప్రతినిధి సాకేత)**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని సారంగాపూర్ మండలంలో గల కస్తూరిభా గురుకుల పాఠశాలలో చలి తీవ్రతతో 6 గురు విద్యార్థినులు అస్వస్థతకు గురైనారు.

చలికి వణుకుతుండగా స్కూల్ సిబ్బంది వీరిని చికిత్స నిమిత్తం 108 ద్వారా జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అక్కడి నుండి మాతా శిశు ఆరోగ్య కేంద్రానికి తరలించారు.ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడానే ఉందని, సాయంత్రం వరకు డిశ్చార్జ్ చేస్తామని అధికారులు తెలిపారు. ఫుడ్ పాయిజన్ వల్ల ఇలా జరిగిందా లేదా మరే ఇతర కారణాల వలన జరిగిందని విషయం ఇంకా తెలిసి రాలేదు.

## జర్నలిస్టులపై దాడులు తగవు..



**-వేములవాడ టియుడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్..**
**వేములవాడ డిసెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**

విధి నిర్వహణలో ఉన్న టీవీ ఛానల్, ఇతర మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు కుటుంబ సభ్యులు ఆయన అనుచరులు దాడి చేయడాన్ని జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే హెచ్ 143 వేములవాడ ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. బుధవారం వేములవాడ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలోని డిప్యూటీ ఎమ్మార్వో జి.రజితకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు, సయ్యద్ లాయక్ పాషా, వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ లు మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా మీడియా మిత్రులు కవరేజ్ కి వెళ్ళిన రిపోర్టర్ల పై సినీ నటుడు మోహన్ బాబు అతని బౌన్సర్లు,కుటుంబ సభ్యులు దాడి చేయడానిపై తీవ్రంగా మండిపడ్డారు.జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి జర్నలిస్టులను హక్కులను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రెస్ క్లబ్ పక్షాన డిమాండ్ చేశారు. వారి సినిమాల ప్రమోషన్లకు వారి చేపట్టే కార్యక్రమాలకు మీడియా వినియోగించుకుంటారు,కుటుంబ వ్యవహారాలు రోడ్డుకు రావడం, కవరేజ్ కి వెళ్ళిన వారిని దూషించి, దండించడం వారి చానల్లో మైకులను లాక్కోవడం సరైన పద్ధతి కాదని వారన్నారు. బేషరతుగా మీడియా ప్రతినిధులకు క్షమాపణ చెప్పాలని అన్నారు. దాడికి పాల్పడిన వారిపై క్రిమినల్ కేసును నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ముఖ్య సలదారులు పాశం భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు సయ్యద్ అలీ, ప్రధాన కార్యదర్శి జితేందర్, నేరెళ్ల కమలాకర్, దెబ్బేటి ప్రవీణ్, కృష్ణారెడ్డి, విష్ణు, ఆసిమ్ ఖాన్ ,మహేష్, శ్రీరామోజు వేణు, ఎంఏ.ఇమ్రాన్, పంపరి నాగరాజ్, పుట్ట దీపక్, సోహెల్, ప్రసాద్, శ్రీధర్ లు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా

**జగిత్యాల, డిసెంబర్ 11 (మన భారత ప్రతినిధి సాకేత)**

జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల జిల్లా పోలీస్ వారి ఆధ్వర్యంలో స్థానిక నిజమాబాద్ రోడ్డులో గల %సా=% ఫంక్షన్ హాల్ లో జాబ్ మేళా జరిగింది.ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ పాల్గొన్నారు. నిరుద్యోగ యువతీ యువకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆపన్నహస్త కోసం ఎదురు చూస్తున్న నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత



**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**
**వేములవాడ డిసెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**

వేములవాడ, అంబేద్కర్ నగర్ కు చెందిన గాజుల గణేష్ సౌమ్య దంపతులు. కూలి పని (సెంట్రింగ్) చేసుకుంటూ జీవినం సాగిస్తున్న క్రమంలో నిరుపేద కుటుంబానికి పెద్దకష్టం వచ్చింది. వీరికి మొదటి సంతానంలో ఇద్దరు కవలలు (ఆడపిల్లలు) జన్మించారు. ప్రస్తుతం వారి యొక్క ఆరోగ్యపరిస్థితి విషమంగా ఉంది. చిన్నారుల యొక్క ఊపిరితిత్తులో ఇన్ఫెక్షన్ ఉందని డాక్టర్లు చెప్పినట్లు, వారికి ఇరువురికీ రోజు వారి హస్పిటల్ బిల్లు దాదాపు 25000/- రూల వరకు ఖర్చు అవుతుందని నిరుపేద కుటుంబానికి మీవంతు ఏదైనా తోచిన సాయం అందించండి అని వారి సన్నిహితులు మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు వారికి సమాచారం అందించడంతో ట్రస్టు, ఇతర వాట్సప్ గ్రూపులలో పోస్టు చేయడంతో దాతలు స్పందించి 16050 రూపాయలు, వెంకట రమణ స్కూల్, వేములవాడ 2000 పదవ తరగతి పూర్వ విద్యార్థులు 2116 రూపాయలు అందించడంతో మొత్తం 18166/- రూపాయల చెక్కు చిన్నారుల తండ్రి గణేష్ గారికి అందజేయ దం జరిగిందని, ఇంకా ఎవరైనా దాతలు మానవతా దృక్పథంతో సహకారం అందించే దాతలు ట్రస్టు గూగుల్ పే/ఫోన్ పే నం. 89855 88060 కు అందించినట్లయితే వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరుగుతుందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, నక్క వేణు, నంది సాయికుమార్, గొండ ప్రసాద్, వొడ్యాల సందీప్, ప్రసాద్, మిరియాల ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపైన సినీ నటుడు మోహన్ బాబు ,వారి అనుచరులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను...



**పోలాస నరేందర్ బీ అర్ ఎస్ నాయకులు,మాజీ సెస్ డైరెక్టర్**
**వేములవాడ డిసెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**

సినీ నటుడు మోహన్ బాబు యొక్క కుటుంబ కలహాల కు సంబంధించిన వార్తను కవరేజ్ చేయుటకు వెళ్లిన పాత్రికేయులపైన మోహన్ బాబు దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.. పాత్రికేయులపైన దాడి చేయడం సరైంది కాదని,దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబుపైన చట్ట పరంగా తగిన చర్యలు తీసుకోవాలని,విధి నిర్వహణలో నున్న మీడియా ప్రతినిధులపై ఇలాంటి దాడులు మళ్లీ జరుగకుండా చూడాలని అన్నారు.

## వేములవాడ రాజన్న ఆలయ ప్రధాన ముఖద్వారం ముందు బిజెపి నేతల నిరసన



**వేములవాడ డిసెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కోడెలు అక్రమ తరలింపు విషయంలో మాకు ఎలాంటి సంబంధం లేదని మొన్నటి రోజున %జూ% చెప్పడం నాకు ఎలాంటి సంబంధం లేదని నేను ఎవరికి సిఫారసు చేయలేదని స్వయాణ దేవదాయ శాఖ మంత్రి చెప్పడం జరిగింది కానీ నిన్నటి రోజున మాదాసు రాంబాబు అనే వ్యక్తి పై గీసుకొండ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావడం అక్కడి పోలీస్ విచారణలో తను వేములవాడ దేవాలయం నుండి కోడేలు తెచ్చుకున్నానని చెప్పడం జరిగింది. స్వయానా దేవదాయ శాఖ మంత్రి సిఫారసు లేక పై వారి అనుచరుడైన మాదాసు రాంబాబు 66 కోడెలను అక్రమంగా తీసుకెళ్లడం దానిలో దాదాపు 28 కోడేలు గోవదశాలకు అమ్ముకోవడం ఇలాంటి సంఘటన చాలా హేయమైన సంఘటన

ఇట్టి విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్టయితే వెంటనే ఇలాంటి సంఘటనకు పాల్పడినటువంటి దేవాదాయ శాఖ మంత్రి ని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని ఇట్టి సంఘటనపై సమగ్ర విచారణ జరిపి నిర్లక్ష్యంగా ఉన్న బాధ్యులైన దేవాలయ అధికారులకు సస్పెండ్ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చెప్పి భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తా ఉన్నాము అదేవిధంగా సంబంధం లేదు అని చెప్పినటువంటి దేవాదాయ శాఖ మంత్రి మంత్రి వారు ఇచ్చినటువంటి సిఫారసు లెటర్ వల్లనే ఈ సంఘటన జరిగింది కనుక ఈ సంఘటనపై బాధ్యత వహించి శ్రీ రాజరాజేశ్వర స్వామికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తా ఉన్నాము. ప్రభుత్వం వెంటనే పూర్తి విచారణ జరిపి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ పవిత్రతను హిందువుల మనోభావాలను భక్తుల మనోభావాలను కాపాడాలని చెప్పి భారతీయ జనతా పార్టీస్ పక్షాన కోరుతా ఉన్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, గుడిసె మనోజ్, రేగుల రాజకుమార్, నామాల శేఖర్, కోరెపు నరేష్, ఖమ్మం పృథ్వీరాజ్, బండి నరేష్, కోరేపు వెంకటేష్, శ్రావణ్, నగేష్ బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి నిమ్మశెట్టి విజయ్...




**వేములవాడ డిసెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**

రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను వెంటనే బర్తరఫ్ చేయాలని వేములవాడ కౌన్సిలర్, బీఆర్ఎస్ నేత నిమ్మశెట్టి విజయ్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల కోరిన కోరికలు తీర్చే స్వామి వారి కోడెలను కళేబరాలకు తరలించడంపై స్థానిక ఎమ్మెల్యే దీనిపై స్పందించాలని కోరారు. పేదల పెన్నిధి అయిన వేములవాడ రాజన్న స్వామి కోడెలను జంతు కళేబరాలకు తరలించడంపై అయన మండిపడ్డారు. మొన్నటికి మొన్న కోడెల అక్రమ రవాణా చేస్తున్నారని నిరసన వ్యక్తం చేశామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## మీడియాపై దాడిని ఖండిస్తున్నాం



**టీయూడబ్ల్యూజే హెచ్ 143 అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్.**
**ఎమోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేయాలి.**
**వేములవాడ డిసెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**

విచక్షణ మరచి, విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వేములవాడ టియుడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ తెలిపారు. కవరేజ్ కు వెళ్లిన వివిధ టీవీ ఛానళ్ల ప్రతినిధులపై దాడికి దిగిన సినీ నటుడు మోహన్ బాబుపై కేసు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని తెలిపారు.

## మున్సిపల్ లో విలీనమైన గ్రామాల రోడ్ల అభివృద్ధి పట్టదా....



**వేములవాడ డిసెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బుట్టి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మునిసిపల్ విలీనమైన అయ్యోరుపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు ఎంత అధ్వాన స్థితిలో తయారయ్యిందో చూడండి అధికారులారా, పాలకులారా, మరి అభివృద్ధి పట్టణాలకే పరిమితమైతదా అని చెప్పి ఈ సందర్భంగా జిల్లా సిపిఎం పార్టీ పక్షాన ప్రభుత్వ దృష్టికి తేవడం జరుగుతుంది. ఇప్పటికైనా వేములవాడ నుంచి అయ్యర్ పల్లికి వెళ్లే రహదారిని సెంట్రింగ్ లైటు సిస్టంతో డబల్ రోడ్డు గా మార్చి నిర్మాణాలు చేపట్టాలని వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి జిల్లా సిపిఎం పార్టీ కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ ప్రయాణికుల, మరియు రైతుల పక్షాన పత్రిక ముఖంగా విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.

## టిఆర్ఎస్ పార్టీ నాయకుడిని హైదరాబాద్ హాస్పిటల్లో పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్సీ



**జగిత్యాల ,డిసెంబర్ 11 (మన వార్త ప్రతినిధి సాకేత)** జగిత్యాల పట్టణంలోని 37వ వార్డుకు చెందిన పార్టీ నాయకులు సింహరాజు శ్రీధర్ కి రెండు రోజుల క్రితం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో డీవీటీ కాలుకు సంబంధించి ఆపరేషన్ కాగా ఈరోజు సింహారాజు శ్రీధర్ ను హాస్పిటల్ లో ఎమ్మెల్సీ ఎల్ రమణ కలిసి చికిత్స నిమిత్తం ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. తదుపరి హాస్పిటల్ సిబ్బందితో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

## దుర్మార్గున్ని కఠినంగా శిక్షించాలి...



**ఇల్లంతకుంట డిసెంబర్: 11 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట: "కీసరలో" రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన దుర్మార్గున్ని కఠినంగా శిక్షించాలని మండల అంబేద్కర్ సంఘాల నాయకులు,ఎమ్మార్పీఎస్ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మండల అంబేద్కర్ సంఘం ఎమ్మార్పీఎస్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.భారత రాజ్యాంగ నిర్మాత బీ.ఆర్.అంబేద్కర్ కు రక్షణ లేకపోతే సామాన్య ప్రజలకు రక్షణ ఎక్కడ ఉ ంటుందని ప్రశ్నించారు.దోషిని కఠినంగా శిక్షించాలని లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు వెనకాడమని హెచ్చరిస్తూ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తడక పల్లి భూమయ్య,ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంద రాజు,సీనియర్ నాయకులు గన్నేరు మల్లయ్య,పసుల వెంకటి,మంద రాములు,రాగటి దేవాదాస్,బడుగు లింగం,గుండేటి రాజు,రాకేష్,లక్ష్మణ్,మధు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గీతా పాఠకునికి బిజేపి ఆధ్వర్యంలో సన్మానం



**శంకరపట్నం:డిసెంబర్ 11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** గీతా జయంతిని పురస్కరించుకొని శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన గీతా ప్రచారకుడు,గీతా పఠనదారి 18 పర్వాలు అనునిత్యం పఠియిస్తూ.. గ్రామంలో ఆధ్యాత్మికత పెంపొందించుటకు కృషి చేస్తున్న భూపతి శంకర్ లింగం ను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి,ఎస్టి మోర్చ మండల అధ్యక్షుడు బిజిలి సారయ్య,శక్తి కేంద్రం ఇన్చార్జ్ రాసమల్ల శ్రీనివాస్,బొజ్జ సాయిప్రకాష్,గుర్రం శ్రీనివాస్, భక్తులు నాగభూషణం భూపతి,పార్థసారథి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ 2024 ఆటల పోటీలు ప్రారంభించిన ఎంపీడీవో



**కమలాపూర్ డిసెంబర్ 11(మనవార్త ప్రతినిధి కళ్యాణ్)** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో సీఎం కప్ 2024 కి సంబందించిన క్రీడలను ఎంజెపి బాలుర పాఠశాలలో మండల స్థాయి కబడ్డీ, వాలీబాల్, కోకో వంటి పోటీలను కమలాపూర్ మండల ఎంపీడీవో గుండె బాబు ప్రారంభించారు ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల్లో వివిధ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు ఆటల పోటిల్లో పాల్గొననున్నారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సురేష్ కమలాపూర్ సిఐ హరికృష్ణ ఎంపీఓ రవీందర్ మరియు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ మరియు ఎంజెపి బాయ్స్ ఎంజెపి గర్ల్స్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసిన ఎమ్మెల్యే



**ఇల్లంతకుంట డిసెంబర్: 11 ( మన వార్త ప్రతినిధి బాంగోని రాజు )** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలో మండల స్థాయిలో జరుగుతున్న సీఎం కప్ ఆటల పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అందజేసిన దుస్తులను బుధవారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో క్రీడాకారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకొని రాష్ట్రస్థాయి పోటీలలో కూడా పాల్గొనాలని కోరారు.వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని,స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు లభిస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తిరుపతి,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,యాదవ్,బాలయ్య,గజ్జల రాజశేఖర్ గౌడ్,రమేష్ గౌడ్,అనిల్,రవి,రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ ఛైర్మన్ ను సన్మానించిన ఉజ్వల్ రెడ్డి



**జహీరాబాద్, డిసెంబర్ 11 (మన వార్తా):** సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంజయ్య యాదవ్ ను జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం సీనియర్ నాయకులు సిద్దం ఉజ్వల్ రెడ్డి సన్మానించారు. బుధవారం నాడు గొల్ల అంజయ్య యాదవ్ ఉజ్వల్ రెడ్డి గృహానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉ జ్వల్ రెడ్డి యాదయ్యను గౌరవంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిడిసి ఛైర్మన్ ముబీన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ హర్షవర్ధన్ రెడ్డి, నాగిరెడ్డి, మాజీ కౌన్సిలర్ శేఖర్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడిని ఖండించిన వేములవాడ ప్రెస్ క్లబ్ ఐజేయు..



**-నటుడు మోహన్ బాబు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్..**

**వేములవాడ డిసెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** జర్నలిస్టులపై దాడిని ఖండిస్తూ వేములవాడ ప్రెస్ క్లబ్(ఐజేయు) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ మహేష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. మోహన్ బాబు కుటుంబాల తగాదాల వల్ల మీడియా కవరేజ్ కు వెళ్ళిన పాత్రికేయులపై దాడులు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. మోహన్ బాబును అరెస్ట్ చేసి అతనిపై చట్టబరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి నూగురి మహేష్, సంయుక్త కార్యదర్శి దూలం సంపత్, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు హింగే శ్రీనివాస్ మరియు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ జాతీయ మహాసభ విజయవాడలో విజయవంతం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 11 మన వార్తా ప్రతినిధి** జే ఏ ఏ ప్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఈరోజు విజయవాడలో విజయవాడలో ప్రెస్ క్లబ్ నందు నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా గారి ఆదేశానుసారంగా అన్ని రాష్ట్రాల నుంచి రాష్ట్రాల జిల్లాల నుండి మన తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఆధ్వర్యంలో సుమారుగా 35 మంది ఈ యొక్క కార్యక్రమానికి వెళ్లడం జరిగింది తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు వై ప్రభాకర్ గారు ఆదేశానుసారం యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవడం జరిగింది ఆయన మాట్లాడుతూ నేషనల్ యూనియన్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా లో కలిసి ఉండాలని కార్యక్రమాలలో వివిధ రకములు సంస్థల లో పనిచేస్తున్న విలేకరులు అందరు కూడా ఈ యొక్క కార్యక్రమానికి విచ్చేసినందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు అంతేకాకుండా పత్రికల్లో పని చేసే విలేకరులు అందరు కూడా వివిధ రకమైన సమస్యలపై పోరాటం చేసి వారి యొక్క సమస్యలను పరిష్కార దిశ గా అడుగులు వేయాలి కోరుకుంటూ అంతే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా గాని జిల్లావ్యాప్తంగా గాని ఒక సభ్యుడు ఒక సభ్యుడు ఒకే పదవి అని నినాదంతో ముందుకు పోవాలని జిల్లాల వారీగా రాష్ట్రాల వారిగా ఉన్న నాయకులు అందరికీ ఈ విషయాన్ని తెలియజేయడం జరిగింది అంతేకాకుండా ఈ కార్యక్రమానికి విచ్చేసిన హిమాచల్ ప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ సిక్కిం జార?ండ్ మరియు ఆంధ్రప్రదేశ్ పోణం రాజు కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఈ యొక్క కార్యక్రమానికి మమ్ము పిలిచినందుకు మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంఖవారి ప్రశాంత్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పుల రమేష్, తెలంగాణ జనరేషన్ మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కత్తి బాలకృష్ణ, దూరపాక వికాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, ములుగు జిల్లా ఇన్చార్జ్ శ్యామల ప్రవీణ్, చల్లగుండ్ల సతీష్, జిల్లా సెక్రెటరీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవాడ మహాసభ విజయవంతం చేయడం జరిగింది.

## రక్తదానం చేసిన సెట్విన్ ఛైర్మన్ అభిమానులు



**జహీరాబాద్, డిసెంబర్ 11 (మన వార్తా):** తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ ఛైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో గిరిధర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి కేక్ కట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు గిరిధర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి, నియోజకవర్గ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, యంపిపిలు, సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. తన జన్మదినాన్ని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన పార్టీ కార్యకర్తలకు గిరిధరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## కెసిఆర్ ఉద్యమం వలనే తెలంగాణ సాధించాం...



**కూకట్పల్లి ,డిసెంబర్11(మన వార్త ప్రతినిధి)** ప్రతి తెలంగాణ బిడ్డ పోరాటం, ఉద్యమకారుల పోరాటం కెసిఆర్ ఉద్యమంతో పాటుగా అమరణ నిరాహార దీక్ష చేయడం వల్లే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు . కార్పొరేటర్ శిరీష బాబురావు , రాగిడి లక్ష్మ రెడ్డి తో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 1969 నుండి తెలంగాణ రాష్ట్రానికి వెన్నుపోటు పొడిచిందని శ్రీకాంత్ చారి, యాదగిరి రెడ్డి, లాంటి ఎందరో అమరవీరుల త్యాగాలు, కెసిఆర్ అమరణ నిరాహార దీక్ష, ఉ ద్యమకారుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ అంటే బతుకమ్మ అలాంటి బతుకమ్మను తీసివేసి అమ్మ వారి కిరటాన్ని తీసివేసి బతకమలేని కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ చేసిన అభివృద్ధి పనులకు పేర్లు మార్చడమే తప్ప ప్రజలకు సంక్షేమ పథకాలలో అభివృద్ధిలో గుండు సున్న పెట్టారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడగానే కాంగ్రెస్ తల్లిని వాళ్ల గాంధీభవన్ కి పంపించి మళ్లీ బతకమ్మ ఉండే మా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకుంటామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, రాజేష్ రాయ్, సురేష్ రెడ్డి, పవన్, నాగరాజు, సాయి, లక్ష్మి రాజు భవాని, భారతి, తదితరులు.

## ఎంఎల్ఏ కృతజ్ఞతలు తెలుపుతున్న పద్మశాలి కులస్తులు




**శాయంపేట మనవార్త (డిసెంబర్ 11)**మండలంలోని పత్తిపాక గ్రామంలో పద్మశాలి భవన నిర్మాణాన భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు జూన్ నెలలో పది లక్షల రూపాయల సీడీఎఫ్ నిధులతో శంకుస్థాపన చేశారు.కాగా కుల బాంధవులు సమావేశం నిర్వహించుకోవడానికి సంఘ భవనం అవసరమని మరో 10 లక్షల నిధులు మంజూరు చేయాలని కోరిన వెంటనే మొత్తం గాను 20 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.బుధవారం భవన నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో కులస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎంఎల్ఏ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకట్రాజిరెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ ప్రకాశం, చేనేత సంఘం అధ్యక్షులు గుర్రం రమేష్,పరపతి సంఘం మాజీ అధ్యక్షులు కందగట్ల ప్రవీణ్ కుమార్,రామకృష్ణ,కులస్తులు సూర్యనారాయణ, బంక ప్రవీణ్, కందగట్ల హరికృష్ణ, రాజేష్ కుసుమ రమేష్, గుర్రం అరవింద్,కందగట్ల చంద్ర ప్రకాష్ పార్టీ నాయకులు ముస్కుల నరేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై దాడులు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**-జేఎస్ఎస్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వొద్యాల వేణు...**

**వేములవాడ డిసెంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** వేములవాడ.మీడియా కవరేజ్ కు వెళ్ళిన పాత్రికేయులపై సినీనటుడు మోహన్ బాబు, వారి అనుచరులు దాడులు చేయడాన్ని జర్నలిస్టుల సంక్షేమ సంఘం యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వోద్యాల వేణు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వొద్యాల వేణు మాట్లాడుతూ దాడులకు పాల్పడ్డ వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని రూపొందించి, వారి హక్కులను కాపడాలని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

## నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 11)** జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ సునీల్ ప్రారంభించినారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు గోపాలమిత్ర సేవలను వినియోగించుకోవాలని పశువులు ఎదుకు వచ్చినప్పుడు లింగ నిర్ధారిత వీర్యంతో కృత్రిమ గర్భధారణ చేయడం ద్వారా మేలు జాతి ఆడ దూడలు వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. దూడలకు నట్టల నివారణ మందులను త్రాగించడం వల్ల దూడలలో మరణాల శాతం తక్కువ అవుతుందని పేర్కొన్నారు. ఈ శిబిరంలో 64 పశువులకు గర్భాధారణ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ నూకల ప్రకాష్ రెడ్డి గోపాలమిత్రులు కళ్లెపు సుదర్శన్, యస్. మధుకర్ డి.సుమన్ మరియు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు అందజేత..




**జమ్మికుంట, డిసెంబర్ 11( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోనీ ప్రభుత్వ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1979 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాలలోని 25 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేశారు. అన్నిరంగాలలో ముదుంటున్న విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగంలో ప్రతిభ కనబరచాలని మా పూర్వ విద్యార్థులు విద్యార్థులకు ఉపయోగపడేలా స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. మా పాఠశాలలోని విద్యార్థులు వివిధ క్రీడా విభాగాలలో చలో మరియు రాష్ట్రస్థాయిలో రాణిస్తూ పథకాలు సాధిస్తున్నారని తెలిపారు. ఆటలలో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులు స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేసిన పూర్వ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగొండ సదానందం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అయిత సుధాకర్, చందా శివకుమార్,రాణా ప్రతాప్,మల్లికార్జున్ సురేందర్, వెంకటేశ్వర్లు, రవీందర్ ,రవీందర్ రెడ్డి,పీడీ ప్రేమలత,ఎన్ సీసీ ఆఫీసర్ శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం,1979 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్ దాతృత్వం



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 11) :**
శాయంపేట మండల కేంద్రంలో అంగన్వాడి సెంటర్ 3లో ఆయాగా పనిచేసి పదవీ విరమణ పొందిన మహమ్మద్ మీరాంబి బుధవారం ఉదయం మరణించగా తన వద్ద పనిచేసిన మీరాంబి కుటుంబానికి అంగన్వాడీ టీచర్ రామ సహాయం అరుణ తన కుమారులు అరుణ్ రెడ్డి, వరుణ్ రెడ్డి లతో కలిసి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆయా గా పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. మృతురాలి కుటుంబానికి భవిష్యత్తులో కూడా చేయూతనిస్తానని అరుణ తెలిపారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్



**-దామెర శివారులో ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్..**
**ఎల్కతుర్తి డిసెంబర్ 11 మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్**
10-12-2024 తేదీ రోజున సాయంత్రం సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు ఎల్కతుర్తి మండలం లోని దామెర శివారులో ఎస్సై తన సిబ్బందితో సమ్మక్కలగద్దె దగ్గర ఖాళీ స్థలంలో రైడ్ చేయగా ఏడుగురు పేకాట రాయుళ్లు పట్టుబడ్డారు. మరో ఇద్దరు వ్యక్తులు పరారైనారు. నేర స్థలంలో 18300/- రూపాయల నగదు, ప్లే కార్డ్స్ మరియు 6 సెల్ ఫోన్లు 3 ద్విచక్ర వాహనాలు మరియు ఒక ఆటో ఉండగా వాటిని అంచుల సమక్షంలో సీజ్ చేసి ఎల్కతుర్తి పీఎస్ కు నిందితులతో పాటుగా తీసుకొచ్చి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ బి విఠల్ రావు మరియు బుచ్చి లింగం మరియు కానిస్టేబుల్లు తిరుపతి,రంజిత్, సుమన్ లు ఎస్సై గోదారి రాజ్ కుమార్ తో పాటు రైడ్ పాల్గొని నిందితులను పట్టుకోవడానికి సహకరించారు. రైడ్ పాల్గొన్న టీమ్ సీఐ పులి రమేష్ అభినందించారు.

## శబరిగిరీసునికి అభిషేకం...



**శాయంపేట మనవార్త (డిసెంబర్11)** మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర జరిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో బుధవారం శబరిగిరీసుడు అయ్యప్ప స్వామికి వినాయకునికి దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి ఆధ్వర్యంలో మాల ధరించిన అయ్యప్ప స్వాములు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అర్చకులు ఆరుట్ల కృష్ణమాచారి అష్టోత్తరాలతో ప్రత్యేక పూజలు చేసినారు. ఈ కార్యక్రమంలో గట్టు కిషన్,మార్త సుమన్,గోరంట్ల ప్రశాంత్ భక్తులు పాల్గొన్నారు.

## 2 లక్షలు విలువ చేసే నిషేధిత గుట్కా పాకెట్లను పట్టుకున్న కల్వకుర్తి పోలీసులు



**డిసెంబర్ 11మన ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్.కల్వకుర్తి డి.ఎస్.పి పి. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు కల్వకుర్తి సర్కిల్ ఇనిస్పెక్టర్ బి.నాగార్జున, సబ్ఇన్స్పెక్టర్ జి.మాధవరెడ్డి మరియు సిబ్బంది కలిసి కల్వకుర్తి పట్టణం లోని హైదరాబాద్ చౌరస్తా లో వాహనాల తనిఖీ చేస్తుండగా హైదరాబాద్ చౌరస్తా వైపు నుండి వస్తున్న ఒక ఆటోనుట 22 6310ఊ నడుపుతున్న వ్యక్తి పోలీసు వారిని చూసి ఆటోను వెనక్కి తిప్పి వేగంగా పారిపోతుండగా దానిని పట్టుకొని డ్రైవర్ ను విచారించగా తన పేరు సిద్ధి గారి నరసింహ పెంటయ్య , వయస్సు:35 సం,లు , వృతి:ఆటో డ్రైవర్, కులం: ఎస్సీ-మాదిగ ఆర్/ఓ. కర్కల్ పహాడ్ గ్రామం.కడ్తాల్ మండలం , రంగారెడ్డిజిల్లాఅనితెలియజేయడం జరిగింది. ఆటోనుతనిఖి చేయగా ఆటో కు సంబందించినట్టి డాకుమెంట్స్ సరిగ్గా చూపించలేదు, మరియు ఆటో లో ఏమీ ఉన్నాయని విచారించగా సరియైన సమాదానం రాకపోవడం తో ఆటోలో ఉన్న సంచులలో నిషేదిత పొగాకు గుట్కలకు సంబందిన్చినట్టి సంచులు ఉండటం వలన వాటికి సంబంచిన రషీద్ లు,బిల్లులు ఎటువంటివి చుపించాలేకపోవడం జరిగింది. దాని వలన వాటిని పంచుల సమక్షం లో పంచనామా నిర్వహించి స్వాధీన పరుచుకొని డ్రైవర్ అయిన సిద్ధిగారి నరసింహ పెంటయ్య ను విచారించగా అతని యజమాని అయిన ఆమనగల్ మండల కేంద్రానికి చెందిన క్రాంతి కుమార్ యొక్క ఆదేశాల ప్రకారం ప్రభుత్వం నిషేధించిన గుట్కా బస్తాలను కల్వకుర్తి లోని దుకాణంలలో ఇవ్వడానికి వస్తుండగా పోలీస్ వారు పట్టుకున్నారు అని తెలిపినాడు. గుట్కాలు సంచులు మరియు డ్రైవర్ నుతీసుకువచ్చి కేసు నమోదు చేయనైనది. స్వాధీనము చేసుకొన్న వాటి వివరములుసాగర్ ప్యాకెట్లు. విమల్ మూడు ప్యాకెట్లు. ఆర్. ఆర్. నాలుగు ప్యాకెట్లు. నవరతన్ పాన్ మసాలా పాకెట్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది వీటి విలువ 2 లక్షలు ఉంటుందని మీడియా మిత్రులకు తెలియజేశారు.

## మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిని ఖండిస్తున్నాం..



**-టీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కమిటీ..**
**జమ్మికుంట, డిసెంబర్ 11( మన వార్త ప్రతినిధి):**
మీడియా ప్రతినిధులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) తీవ్రంగా ఖండించింది. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉన్న మీడియాకు జవాబుదారిగా ఉండాల్సిన వ్యక్తులు అసహనంతో భౌతికదాడులకుపాల్పడడం సరైంది కాదని ఫెడరేషన్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు సౌడమల్ల యోహాన్, ఏ బూసి. సంపత్ లు పేర్కొన్నారు. సమాజానికి వాస్తవాలు చెప్పడం కోసం పాత్రికేయులు వృత్తి నిబద్ధతతో పనిచేస్తారని, అలాంటి మీడియా ప్రతినిధులపై దాడీ చేసిన మోహన్ బాబు మీడియా కు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్ బాబుపై కేసు నమోదు చేయాలని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి



**-ఎమెల్సీ శంభీపూర్ రాజు..**
**కుత్బుల్లాపూర్,డిసెంబర్,11,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ వల్ల శంభిపూర్ కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవ్వాలని ఆహ్వానపత్రికలను పలువురు అందజేశారు.

## జన కళ్యాణ్ దివస్ కు ఆర్థిక సహాయం అందజేత



వేములవాడ పట్టణం బాలానగర్ కాలనీకి చెందిన మెండ లక్ష్మి రాజం దంపతులు జనకళ్యాణ్ దివస్ కు 1000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ యెక్క 1000 రూపాయలను బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనుగుందుల వెంకన్న,వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు గసికంటి అరుణ్కి అందజేశారు.. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనుగుందుల వెంకన్న మాట్లాడుతూ.. బహుజన వర్గాలు, చిరు వ్యాపారులు, ఉద్యోగస్తులు, మేధావులు, ప్రజలు బహుజన సమాజ స్థాపన కొరకు ఉద్యమస్తున్న బహుజన నాయకులకు జన కళ్యాణ్ దివస్ కు ప్రతి ఒక్కరు సహయ సహకారాలు అందజేయాలనీ కోరారు ఈ సందర్భంగా మెండ లక్ష్మి రాజం దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



**-ప్రాధాన్యతా క్రమంలో పనులు చేపట్టాలి..**
**-నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలి..**
వరంగల్ నగర అభివృద్ధిపై అధికారులతో సమీక్షించిన రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హనుమకొండ జిల్లా డిసెంబర్ 11(మన వార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మరియు వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపధ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై బుధవారం సచివాలయంలోని తన కార్యాలయంలో వరంగల్ జిల్లా మంత్రులు శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా వరంగల్ నగర అభివృద్ధి, ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ , భద్రకాళి చెరువు, విమానాశ్రయం తదితర అంశాలపై ప్రధానంగా చర్చించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని,ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణను యుద్ధప్రాతిపదికన భద్రకాళి చెరువు శుద్దీకరణపనులను వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రాధాన్యత క్రమంలో పనులను చేపట్టి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీ దాన కిశోర్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ శ్రీదేవి, మైనింగ్ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయండి...



**-మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్...**

**జమ్మికుంట, డిసెంబర్ 11(మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న వారి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల కోసం సర్వే వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని12, 23, 24, 25,26, 27 పలు వార్డులలో స్వయంగా కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ పర్యటించారు. సర్వే చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. వార్డు ఆఫీసర్లు విధిగా ప్రతి దరఖాస్తు దారుని ఇంటికి వెళ్లి సర్వే పనులు అన్ లైన్ లో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి తో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న ఇంద్రానగర్ కాలనీ



**డిసెంబర్ 11 మన వార్త ప్రతినిధి**

తల్లిదండ్రులు చనిపోయిన కుటుంబానికి అండగా 27.100 ఆర్థిక సాయం కల్వకుర్తి పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీ లో శేఖర్ యాదవ్ ఆటో నడుపుతూ జీవనం సాగించేవాడు. కొన్ని అనారోగ్య కారణాల వల్ల అతని భార్య చనిపోయింది. శేఖర్ యాదవ్ కు ఇద్దరు పిల్లలు శేఖర్ యాదవ్ అనారోగ్య కారణాలవల్ల చనిపోవడం జరిగింది. ఈ విషయం ఇంద్రానగర్ కాలనీ లోని పెద్దలు. సభ్యులు. కాలనీవాసులు. ఆ కుటుంబానికి తమ వంతు సహాయంగా 27100 ఫోన్ పే ద్వారా స్వీకరించి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముందుకు నడిపించిన కాలనీ పెద్దలకు ప్రజలకు యూత్ సభ్యులు. బండారి శ్రీనివాసులు. సైదులు గౌడ్. పోల ప్రవీణ్ కుమార్. బాబీ దేవ్. భోజరాజు శ్రీనివాసులు. అంజి గౌడ్. దుగ్యాల శ్రీనివాసులు. రాజేష్. ఆనంద్. చంద్ర కిరణ్. వంశీ యాదవ్. రవి. దుద్యాల కుంభం మహేష్. ఇంద్రానగర్ కాలనీవాసులు నాయకులు తదితరులు ఉన్నారు.

# అన్న ప్రసాద వితరణ...



**శంకరపట్నం:డిసెంబర్ 11 (మనవార్త ప్రతినిధినేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మైలాల మల్లన్న,గొల్ల కేతమ్మ, బలిజ మేడాలమ్మ,గణపతి, నంది,శివలింగ,ధ్వజస్తంభం మరియు నూతన ఆలయ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి వచ్చిన భక్తులకు ముత్తారం గ్రామానికి చెందిన ఆర్ఎంపి గూళ్ల రమేష్ కుటుంబ సభ్యులు బుధవారం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించి భక్తులకు, గ్రామస్తులకు భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రమేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు మారవెని రాజయ్య,కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి క్రీడలకు సెయింట్ థామస్ విద్యార్థి ఎంపిక..



**-మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ లో రాణించిన సెయింట్ థామన్ విద్యార్థి..**

**జమ్మికుంట, డిసెంబర్ 11( మన వార్త ప్రతినిధి):** మండల స్థాయిలో బుధవారం బారుల ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ టోర్నమెంట్ లో అథ్లెటిక్స్ విభాగంలో సబ్ జూనియర్ కేటగిరీలో ట్రయతిన్ రన్నింగ్ 400,100, మీటర్స్ మరియు లాంగ్ జంప్ లో వి. సాయి హర్షిత్ మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని పాఠశాల కరస్పాండెంట్ ప్రిన్సిపల్ ఫాదర్ శరన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థిని అభినందించారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన క్లాత్ షోరూం ను ప్రారంభించిన పరకాల ఏసీపీ



**డిసెంబర్ 11 హనుమకొండ జిల్లా వరకాల మండలం (మనవార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**

ఈ రోజు పరకాల పట్టణ కేంద్రంలో బాంబే క్లాత్ షో రూమ్ ను ప్రారంభించిన పరకాల ఏసీపీ చిర్రా సతీష్ బాబు,ఈ సందర్భంగా క్లాత్ స్టోర్ యజమాని మాట్లాడుతూ పరకాల ప్రజలకు సరసమైన ధరలకు కాటన్ షార్టింగ్ క్లాత్ లు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల సీఐ క్రాంతికుమార్,పరకాల పట్టణ కాంగ్రేస్ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు ఒంటెరు శ్రవణ్ కుమార్, శ్యామ్ ప్రసాద్,నగేష్,దుప్పటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ పనులు నాణ్యతతో త్వరిత గతిన పూర్తి చేయండి



**డిసెంబర్ 11 మన వార్త ప్రతినిధి**

మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్.కల్వకుర్తి పట్టణంలోని 12వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి నిధుల ద్వారా చేపడుతున్న పనులను కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పరిశీలించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్ పనులను నాణ్యతగా త్వరిత గతిన చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్ లు చిన్న రాంరెడ్డి, శ్రీధర్ రెడ్డి, నాయకులు పడకంటి వెంకటేష్, దున్న సురేష్, నవీన్, దాస్య తదితరులు ఉన్నారు.

# ఆక్రమనకు గురైన ప్రభుత్వ భూమిని పేదలకు పంచేవరకు పోరాటం ఆగదు..




**-మొలంగూర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు: మోరే గణేష్..**

**శంకరపట్నం:డిసెంబర్ 11 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** అక్రమనకు గురైన ప్రభుత్వ భూమిని పేదలకు పంచేవరకు పోరాటం ఆగదని మొలంగూర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మోరే గణేష్ అన్నారు. గుడిసెల పోరాటానికి సిద్ధం నినాదంతో శంకరపట్నం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. మొలంగూర్ గ్రామంలోని సర్వే నెంబర్ (703)(378) లోని ప్రభుత్వ భూమిని కొందరు ఖబ్జాదారులు ఖబ్జా చేశారని, ఆ భూమిని గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ ఒక్కరోజు నిరాహార దీక్ష చేపట్టినట్లు మోరే గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ... చలమలబోర్ లో పేదలు నిర్మించుకున్న గృహాలకు డ్రైనేజ్ కాలువలు విద్యుత్ సౌకర్యం కల్పించి వారికి రెగ్యులరైజ్ చేయాలని గతంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న వాళ్ళకి అట్టి భూమిని రెగ్యులరైజ్ చేసి ఇవ్వాలని పలు డిమాండ్లతో రిలే నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు. డిమాండ్ల సాధనకై దశలవారిగా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ దీక్షకు ప్రముఖ న్యాయవాది మోరె శ్రీనివాస్, కల్వల తాజా మాజీ సర్పంచ్ దాసారపు భద్రయ్య, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు కనుకుంట్ల శ్రీనివాస్,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు అంతడుపుల సతీష్,మెరుగు శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు బుధవారం సాయంత్రం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేసారు. ఈ కార్యక్రమంలో మోరే సతీష్, కాసర్ల కొమురయ్య,తాళ్ల గణేష్, కాలేసి సమ్మయ్య, దాసారపు నరేష్, ఎండి యూసుఫ్,శివ ప్రసాద్, గాజుల శ్యామ్,శివస్వామి, అంబేద్కర్ సంఘం నాయకులు దీక్షలో పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా చర్యలు



**-జిల్లా వ్యాప్తంగా (33005) మంది అభ్యర్థులు హాజరు, (82) పరీక్ష కేంద్రాలు...**

**హనుమకొండ జిల్లా డిసెంబర్ 11(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకటరెడ్డి, సంబధిత జిల్లా అధికారులతో కలిసి గ్రూప్ 2, పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్ 2, పరీక్షల నిర్వహణకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం, పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నామని,
జిల్లా వ్యాప్తంగా (82) పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,(33005) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు డిసెంబర్ 15వ తారీకు ఉదయం 10. నుండి 12. 30, వరకు, మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5.30 వరకు డిసెంబర్ 16వ తారీకు ఉదయం,10 గంటల నుండి 12.30. వరకు, మధ్యాహ్నం 3. గంటల నుండి సాయంత్రం 5. 30 వరకు నాలుగు దఫాలుగా పరీక్షలు జరుగుతాయన్నారు,పరీక్ష కేంద్రంలోకి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సూచనల ప్రకారం అభ్యర్థులు వ్యవహరించాలని, మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్స్ వస్తువులతో రాకూడదని,పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144, సెక్షన్ విధించి, రక్షణ చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయడం జరుగుతుందని తెలిపారు, అభ్యర్థులు పరీక్షకు ఉదయం 8:30 నిమిషాలకు మధ్యాహ్నం పరీక్షకు1.30 కు పరీక్ష కేంద్రంలోనికి హాజరుకావాలని అన్నారు .పరీక్షా కేంద్రాలలో విద్యుత్ సదుపాయం సరిచూసుకోవాలని, టాయిలెట్స్, త్రాగునీరు, అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత సెంటర్ నిర్వాహకులకు సూచించారు,పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు,విద్యుత్ అంతరాయం రాకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, కేంద్రాల వద్ద సానిటేషన్ నిర్వహించాలని, పరీక్షలు జరిగే సమయాలలో అభ్యర్థుల సౌకర్యార్థం బస్సుల సమయాలను మార్చాలని సూచించారు. ఆర్టీసీ అధికారులు, బట్టుపల్లి లోని ఎస్ ఆర్ ప్రైమ్ కళాశాల బట్టిపల్లిలో పరీక్షా కేంద్రం కేటాయించబడిన అభ్యర్థులకు హనుమకొండ బస్టాండ్ నుంచి పరీక్ష జరుగు తేదీలలో ఉదయం 7 గంటలు మరియు 8 గంటలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా అధికారులు, గ్రూప్ 2, పరీక్షల ప్రత్యేక అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు విశ్వబ్రాహ్మణులు వినతి..



**జమ్మికుంట, డిసెంబర్ 11( మన వార్త ప్రతినిధి):** బిసి బి క్రమ సంఖ్య 21 లో విశ్వబ్రాహ్మణ కులం పేరు మాత్రమే ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని విశ్వబ్రాహ్మణులు
ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇందులో కమ్మరి, వడ్రంగి, కంచరి, శిల్పి, అవుసుల వృత్తులు నమోదు అయినవి ఉపకులం కాదు కేవలం విశ్వబ్రాహ్మణ చేతివృత్తులు మాత్రమే గుర్తించాలి అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సహకార కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్ సంస్థ అనుబంధంగా సంఘాలైన ప్రాథమిక విశ్వబ్రాహ్మణ సహకార సొసైటీలకు లిమిటెడ్ సంఘాలకు గత తెలంగాణ బి ఆర్ ఎస్ ప్రభుత్వం 2018 సంవత్సరంలో సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకునే ఒక్క రూపాయి బడ్జెట్ ఇవ్వలేదు 2023 సంవత్సరం జూన్ నెలలో ప్రభుత్వం 5వ నంబర్ జీవో తీసి చేతివృత్తులకు,లక్ష రూపాయలు సబ్సిడీ ప్రకటించి గతంలో ఆన్ లైన్ చేసుకున్న దరఖాస్తులను రిజిస్ట్రేషన్ సొసైటీలకు పట్టించుకోని గత ప్రభుత్వం సొసైటీలకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మేనిఫెస్టో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అసెంబ్లీ ఎన్నికలు 2023 సంవత్సరం పేజీ నెంబర్ 16 బి సి డెకరేషన్ లో ఈ చేతి వృత్తులకు క్రమసంఖ్య నంబరు 13 లో బీసీ కార్పొరేషన్ లో ఫెడరేషన్ కింద నమోదైన ప్రతిసొసైటీలకు ఎన్నికలు నిర్వాణ మరియు రూపాయలు 10 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన నైపద్యంలో మా తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సహకార సొసైటీలకు కార్పొరేషన్ లిమిటెడ్ అనుబంధంగా సొసైటీలకు బడ్జెట్ కేటాయించాలని, 2018 సంవత్సరంలో ఆన్ లైన్ దరఖాస్తు లబ్దిదారులకు పెండింగు దరఖాస్తులకు నిధులు వెంటనే మంజూరు చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. సమర్పించడమైనది ప్రాథమిక విశ్వబ్రాహ్మణ సహకార సంఘాలలో 11 మంది సభ్యులు రిజిస్ట్రేషన్ అయిపోతుంటారు కానీ కోఆపరేటివ్ సొసైటీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. కావున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా సమీక్ష జరిపి కామారెడ్డిలో ప్రకటించిన డిక్లరేషన్ ప్రకారంగా కోఆపరేటివ్ సొసైటీ సబ్సిడీ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు మరియు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తొవిటి సదానంద చారి, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి మరియు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసుల కిరణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రామగిరి లింగయ్య, సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కనపర్తి గ్రామంలో కళాకారుల వేదిక గ్రామశాఖ కమిటీ నియామకం..



**వీణవంక,డిసెంబర్ 11( మన వార్త ప్రతినిధి):**

వీణవంక మండలం కనపర్తి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక ఆధ్వర్యంలో గ్రామశాఖను బుధవారం రోజున ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా చుక్కల రవీందర్,ఉపాధ్యక్షుడిగా బొల్లు సదానందం,కర్నె తిరుపతి,ప్రధాన కార్యదర్శిగా పర్లపల్లి తిరుపతి,కోశాధికారిగా ముంజ రవీందర్ ను ఎన్నుకున్నట్లు జమ్మికుంట మండల కళాకారుల వేదిక అధ్యక్షుడు వేముల అశోక్,ఉపాధ్యక్షుడు రంగు లింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారికి కళాకారులు సమాజంలో ఎదుర్కొన్నటువంటి ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని కోరారు. గ్రామ శాఖ కమిటీకి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు బోల్ల కొమురయ్య,ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు,కోశాధికారి తాళ్లపల్లి సంపత్,సీనియర్ కళాకారులు హుస్సేన్ నాయి,పడాల సత్యనారాయణకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తల్లి వద్దు తెలంగాణ తల్లి ముద్దు



**-ప్రజల మనోభావాలు దెబ్బ తిన్నాయి..**

**-తెలంగాణ తల్లి విగ్రహానికి పాలభిషేకం చేస్తున్న డిప్యూటీ మేయర్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు..**

**నిజాంపేట్,డిసెంబర్ 11(మన వార్త ప్రతినిధి రాజు)**కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహానికి చేసిన అపచారానికి నిరసనగా బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ రాజీవ్ గృహకల్ప లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ఆధ్వర్యంలో నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, సీనియర్ మహిళా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తప్పుపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహం కాంగ్రెస్ తల్లి విగ్రహం మాదిరీ ఉందని, శుభ సూచకంగా కుడి కాలు ముందు ఉండాల్సి ఉండగా,ఈ విగ్రహానికి ఎడమ కాలు ముందు పెట్టారు, సోనియా గాంధీ మెప్పు పొందాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విగ్రహాన్ని మార్చారని తెలిపారు. విగ్రహాన్ని మార్పు ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్, మహిళా నాయకులు, యువ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడి దంపతులు రాజకీయాల నుండి తప్పుకొని తమ నిజాయితీని నిరూపించుకోవాలి



**- తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్...**

**-ఎరుకల వెంకటేష్ గౌడ్ డిమాండ్...**

**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,డిసెంబర్11, మనవార్త.**

తపాస్ పల్లి రిజర్వాయర్ నుండి ఆలేరు నియోజకవర్గానికి సాగు నీరు తీసుకువస్తే తాము రాజకీయాల నుండి తప్పుకుంటామని ఇటీవల తాము చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి దంపతులు రాజకీయ సన్యాసం స్వీకరించి, తమ నిజాయితీని నిరూపించుకోవాలని తుర్కపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎరుకల వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం నాడు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు ఆలేరు ఎమ్మెల్యేగా పనిచేసిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తపాస్ పల్లి రిజర్వాయర్ అనేది ఆలేరు నియోజకవర్గానికి తలాపునే ఉన్నప్పటికీ కూడా అట్టి నీటిని తీసుకురాకుండా తమ రాజకీయ పబ్బం గడుపుకోవటం కోసం హరీష్ రావు సిద్దిపేటకు నీటిని తరలిస్తుంటే కల్లప్పగించి చూశారే తప్ప ఏం చేశారని విమర్శించారు. పది సంవత్సరాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేసిన అభివృద్ధిని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న ఒకే ఒక సంవత్సరంలోనే చేస్తుంటే జీర్ణించుకోలేక ఆయనపై తమ అసుయను అసత్యపు ఆరోపణలు చేస్తూ నియోజకవర్గంలో గందరగోళం సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన కూతురుగా ప్రచారం చేసుకొని ఆలేరు నియోజకవర్గం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినప్పటికీ గోంగిడి దంపతులు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించకుండా తమ సొంత ప్రయోజనాల కోసం పదవులను ఉపయోగించుకున్నారని ఆరోపించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలన్న అను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి కష్ట సుఖాలలో భాగస్వామ్యం అవుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేస్తుంటే జీర్ణించుకోలేకనే ఆయన పై అసత్యపు విమర్శలు చేయడం సమంజసం కాదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఐలన్నకు అన్ని వర్గాల ప్రజల మద్దతును చూసి తట్టుకోలేక అసత్యపు ఆరోపణలు చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి




**-సీపీఐ(ఎం) పార్టీ నాలుగో మండల మహాసభ..**

**హసన్ పర్తి డిసెంబర్ 11(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్)**:కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీపీఐ (ఎం) హనుమకొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి అన్నారు.బుధవారం హసన్ పర్తి మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ లో సీపీఐ (ఎం ) పార్టీ నాలుగో మండల మహాసభ జరిగింది.ఈ సమావేశానికి సీపీఐ (ఎం ) మండల కమిటీ సభ్యులు పుల్ల అశోక్ అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో జిల్లా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గాద ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని, మండలంలో సిపిఎం పార్టీని బలోపేతం చేయాలని వారు అన్నారు.జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. చుక్కయ్య మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని,కేంద్ర ప్రభుత్వము ఇంటికో ఉద్యోగం ఇస్తానని ఇప్పటివరకు ఆ ఊసే లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం ) నాయకులు చక్రపాణి, గుమ్మడి రాజుల రాములు, పుల్ల అశోక్,మంద సుచందర్, వేలు రజిత,జూకంటి పద్మ, సతీష్, దేవరకొండ రమేష్, వేలు సుమన్, ఎండీ అనిఫా, నాంపల్లి మౌనిక, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. నూతన మండల మండల కమిటీ ఎన్నిక మహాసభలో హసన్ పర్తి సీపీఐ (ఎం ) పార్టీ మండల కార్యదర్శిగా గుమ్మడిరాజుల రాములను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ సభ్యులుగా పుల్ల అశోక్, వేలు రజిత, జూకంటి పద్మ, గబ్బర్ సతీష్,దేవరకొండ రమేష్, వేలు సుమన్,ఎండి అనిఫా, నాంపల్లి మౌనిక ఎన్నికయ్యారు.

# బిజెపి పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా బూత్ కమిటీ ఎన్నికల నిర్వహణ



**గజ్వేల్ డిసెంబర్ 11 (మన వార్త ప్రతినిధి జీ మురళి)** బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసేందుకు 1o11 కమిటీని పార్టీ శ్రేణుల సమక్షంలో ఏకాభిప్రాయంతో నియమించాలనే పార్టీ ఆదేశానుసారం.గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధి ముట్రాజ్ పల్లి లో 197, 200 బిజెపి బూత్ అధ్యక్షులుగా బోడ్ల రమేశ్, బోడ్ల శివకుమార్, ప్రధాన కార్యదర్శులుగా దేవులపల్లి రాజశేఖర్, మాదగారి స్వామి గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.బిజెపి సీనియర్ నాయకులు వెంకటరమణ, జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి కుడిక్యాల రాములు, బిజెపి గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, శక్తి కేంద్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి మైస విజయ్, పాల్గొని కార్యకర్తల సమక్షంలో ఎన్నికైన అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నత్తి శివకుమార్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి మర్కంటి ఎగొండ, యువమోర్చా జిల్లా కోశాధికారి ఆర్కే యాదవ్, బిజెపి గజ్వేల్ పట్టణ ఉపాధ్యక్షులు నరసింహా ముదిరాజ్, బిజెపి నాయకులు మర్కంటి పోచయ్య మానక ప్రవీణ్ గౌడ్, మర్కంటి రాములు, మాదగారి బాబు తదితరులున్నారు.

# మీడియాపై దాడిని ఖండించిన ఓయూ జర్నలిస్టులు



**- మద్దతు తెలిపిన ఓయూ జేఏసీ..**

**- ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ముందు జర్నలిస్టుల నిరసన...**

**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,డిసెంబర్11 మనవార్త.**

సినీ నటుడు మోహన్ బాబు ఇంటి వద్ద న్యూస్ కవరేజ్ కి వెళ్ళిన మీడియాపై దాడిని ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిస్టులు ఖండించారు. ఈ మేరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిస్టులు ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ముందు నిరసన తెలిపారు. జర్నలిస్టులపై దాడికి ఓయూ జేఏసీ నాయకులు మద్దతు తెలిపుతూ నిరసనలో పాల్గొన్నారు. టీవీ9 రిపోర్టర్ రంజిత్ పై దాడికి పాల్పడ్డ సినీ నటుడు మోహన్ బాబు పై మా అసోసియేషన్ తో పాటు పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోహన్ బాబు పై చర్యలు తీసుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ డివిజన్ ఏసిపి కి ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిస్టులు, ఓయూ జేఏసీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ నిరసనలో ఓయూ జేఏసీ నాయకులు జంపాల రాజేష్, బీమ్ రావు నరసింహ, తిరుపతి, ఉస్మానియా యూనివర్సిటీ నాచారం ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారుడు తిరుమల్ రెడ్డి,అధ్యక్షుడు విక్రమ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్,కోశాధికారి నరసింహ రాజు,ఉపాధ్యాయక్షుడు గణేష్,విశ్వం గౌడ్,కిరణ్ గౌడ్, ఫణీంద్ర చారి,మహేందర్, రాజు,వినయ్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడికి నిరసనగా మేడ్చల్ టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో ధర్నా




**- తక్షణమే మోహన్ బాబును అరెస్టు చేయాలని డిమాండ్...**

**తెలంగాణస్టేట్ఇంచార్జ్, భాస్కర్ చారి,డిసెంబర్11, మనవార్త.**

జర్నలిస్టులపై సినీనటుడు మోహన్ బాబు చేసిన దాడికి నిరసనగా టీయూడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో జర్నలిస్టులు బుధవారం నేరెడ్మెట్ లోని రాచకొండ పోలీసు కమిషనరేట్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. మోహన్ బాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మోహన్ బాబును వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కోశాధికారి మోత వెంకటరెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు దొంతుల వెంకట్ రామ్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు టి మల్కయ్య, భాస్కర్ రెడ్డి, ఎండి అక్బర్,కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వి. శంకర్ లతో కూడిన జర్నలిస్టుల బృందం సీపీ సుధీర్ బాబును కలిసి టివీ9 రిపోర్టర్ రంజిత్, టివీ5 రిపోర్టర్, ఇతర జర్నలిస్టులపై దాడికి పాల్పడిన మోహన్ బాబును వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపి సుధీర్ బాబు మాట్లాడుతూ బాధిత జర్నలిస్టు రంజిత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, మోహన్ బాబు కుటుంబ సభ్యులు నేరుగా వచ్చి సిపి కార్యాలయంలో సమాధానం చెప్పుకోవాలని నోటీస్ జారీ చేసినట్లు చెప్పారు. మోహన్ బాబు, అతని కుటుంబ సభ్యుల వద్ద వద్ద ఉన్న లైసెన్సుడు ఆయుధాలను స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఈసీఐఎల్ చౌరస్తాలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ మోహన్ బాబుకు వ్యతిరేకంగా రాష్ట్రంలో నిరసనకు దిగారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడితే ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్ రెడ్డి లు మాట్లాడుతూ జర్నలిస్టులపై దాడి చేయడం అమానుషమన్నారు. వెంటనే మోహన్ బాబు జర్నలిస్టులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సినీ పరిశ్రమలో పెద్దమనిషిగా చలామణి అవుతూ మీడియాపై దాడికి పాల్పడి తన విలన్ నైజాన్ని బయట పెట్టుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు మల్కయ్య, భాస్కర్ రెడ్డి, బాలరాజు, విజయ్, ఆదిమూలం శ్రీనివాస్, ఎండి అక్బర్, రమేష్,బాలాజీ,సిర శ్రీనివాస్, కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శంకర్,రుద్రగోని నర్సింగ్ గౌడ్, చుక్క రమేష్, జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలి



**-గంజాయి,మత్తువదార్థాల బారిన పడకుండా చూడాలి...**

**గజ్వేల్ డిసెంబర్ 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉంటూ వారి కదలికలను గమనించాలని స్థానిక సీఐలు బి. సైదా, ముత్యం రాజులు అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని పాన్ డబ్బాలు, టీ పాయింట్లను, తనిఖీ చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాలతో గంజాయి మత్తు పదార్థాలపై తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.గంజాయి,మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స్ అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలునిర్వహించడంజరిగిందన్నారు.గంజాయి రహిత జిల్లా గా ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గజ్వేల్ పట్టణంలో ఉన్న పాన్ డబ్బాలు, టీ పాయింట్స్ లలో పట్టణ శివారు ప్రాంతంలో జాగిలాలతో తనిఖీ చేశామన్నారు. మత్తు పదార్థాలు ,మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా సమాచారం ఇవ్వాలన్నారు. అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100, గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.